## • గిరిజనులకు తప్పని తాగునీటికష్టాలు



వానకాలంలోనూ గిరిజనులకు నీటి కష్టాలు తప్పలేదు. పది హేను రోజులుగా మిషన్ భగీరథ నీరు రాక సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండలం మెడుకుంద్యా తండాలోని గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో కిలో మీటరు దూరంలోని చెరువు నుంచి తాగేందుకు నీటిని తెచ్చుకుంటున్నారు. చెరువు నీటిని వాడటం వల్ల పిల్లలకు వాంతులు, విరేచనాలు, విషజ్వరాలు సోకుతున్నాయని వారు ఆందోళన చెందుతున్నారు.
– వట్‌పల్లి

## • పట్టాల మధ్యలో మృత్యుంజయురాలు



వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలంలోని ఓ తండాకు చెందిన గిరిజన మహిళ ఆదివారం సాయంత్రం పనులు ముగించుకుని ఇంటికి వెళ్తున్నది. నవంద్గి (బషీరాబాద్) రైల్వేస్టేషన్ సమీపంలో పట్టాలు దాటుతుండగా.. వేగంగా గూడ్స్ రైలు దూసుకొచ్చింది. దీంతో గమనించిన ఆమె ధైర్యం చేసి పట్టాల మధ్యలో పడుకున్నది. రైలు వెళ్లిపోయాక పైకి లేచింది. దీంతో అక్కడ ఉన్న వారు ఆమె ధైర్యాన్ని మెచ్చుకున్నారు.
– బషీరాబాద్



మాట్లాడుతున్న బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు

# మధ్యాహ్న భోజన కార్మికుల వేతనం పెంచాలి

**బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు**

చిక్కడపల్లి, ఆగస్టు 25 : మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10వేల వేతనం ఇవ్వాలని బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.వెయ్యి వేతనం 3వేలకు పెంచారని గుర్తు చేశారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో వంట కార్మికలకు 10వేలు ఇస్తామని మభ్యపెట్టి ఓట్లు వేయించుకున్న రేవంత్‌రెడ్డి అమలుచేయకుండా మోసగించారని మండిపడ్డారు. ధర్నాకు మల్కాజిగిరి ఎంపీ ఈటల మద్దతు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు హన్మాండ్లుచారి, ప్రధాన కార్యదర్శి బాబాయి, భా రతి, సంతోష, మంజుల, శేషన్న పాల్గొన్నారు.

## • మున్నూరుకాపుల మౌనదీక్ష



మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి జనాభా ప్రతిపాదికన తమకు అన్ని రంగాల్లో రిజర్వేషన్ కల్పించాలని మున్నూరు కాపు కులస్థులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలకేంద్రంలోని మున్నూరుకాపు సంఘ భవనంలో ఆదివారం మౌనదీక్ష చేపట్టారు.
– మద్నూర్

## డెంగ్యూతో యువకుడి మృతి

**విషజ్వరంతో చిన్నారి..**

రామారెడ్డి/కొత్తగూడ, ఆగస్టు 25: రాష్ట్రంలో డెంగ్యూ, విషజ్వరాల బారిన పడి ప్రజలు ప్రాణాలు కోల్పోతూనే ఉన్నారు. ఆదివారం డెంగ్యూతో యువకుడు, విషజ్వరంతో చిన్నారి మృతిచెందారు. కామారెడ్డి జిల్లా సదాశివనగర్‌కు చెందిన చిలుక నరేశ్(28) ఉద్యోగరీత్యా హైదరాబాద్‌లో ఉంటున్నాడు. అతడికి మూడ్రోజుల క్రితం జ్వరం రావడంతో కామారెడ్డిలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చేర్పారు. పరిస్థితి విషమించగా హైదరాబాద్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం హనుమాన్‌తండాకు చెందిన భూక్యా రాజేందర్–సంధ్య దంపతుల కూతురు రూప(18 నెలలు)కు ఐదురోజుల క్రితం జ్వరం రావడంతో నర్సంపేటలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎంకు తరలిస్తుండగా మృతి చెందింది.

## అమెరికాలో సూర్యాపేట జిల్లా వాసి మృతి

సూర్యాపేట, ఆగస్టు 25(ఆత్మకూర్.ఎస్) : సూర్యాపేట జిల్లా ఆత్మకూర్.ఎస్ మండలం పాతర్లపహాడ్‌కు చెందిన ప్రవీణ్‌కుమార్ (39) అమెరికాలోని స్విమ్మింగ్‌పూల్‌లో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ప్రవీణ్ ఐదేండ్ల క్రితం టీచర్‌గా అమెరికా వెళ్లాడు. భారత కాలమానం ప్రకారం శనివారం ఉదయం 8 గంటలకు ప్రవీణ్‌కుమార్ సమీపంలోని స్విమ్మింగ్ పూల్‌కు వెళ్లి ప్రమాదవశాత్తు అందులో మునిగి మృతి చెందినట్టు అతడి భార్య కుటుంబ సభ్యులకు తెలిపింది.

# నల్లగొండ దవాఖానలో మరో దారుణం

- డాక్టర్ల నిర్లక్ష్యంతో ప్రసవంలోనే శిశువు మృతి!
- ప్రైవేట్‌కు తరలిస్తుండగా అడ్డగించి ప్రసవం చేసిన వైద్యులు
- డాక్టర్లు, నర్సుల నిర్లక్ష్యమేనంటూ బాధితుల ఆందోళన
- కుర్చీలో గర్భిణి ప్రసవం ఘటన మరువక ముందే..



మీడియాతో మాట్లాడుతున్న బాధితురాలు శ్రీలత భర్త రాజు

రామగిరి, ఆగస్టు 25 : నల్లగొండ జిల్లా కేంద్ర దవాఖానలో మరో దారుణ ఘటన చోటుచేసుకున్నది. కుర్చీలో గర్భిణి ప్రసవం జరిగిన విషయం మరువకముందే వైద్యులు, సిబ్బంది నిర్వాకంతో మరో మహిళ గర్భంలోనే శిశువు మృతిచెందింది. శ్రీలత భర్త రాజు మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం.. మాడ్గులపల్లి మండలం గారకుంట పాలేనికి చెందిన చెరుకుపల్లి శ్రీలతను ప్రసవం కోసం కుటుంబ సభ్యులు శుక్రవారం నల్లగొండలోని మాతా శిశు సంరక్షణ కేంద్రానికి తీసుకొచ్చారు. శనివారం సాయంత్రం 6 గంటల వరకు వైద్యులు పట్టించుకోకపోవడంతో ఆందోళన చెందిన బాధితులు ప్రైవేట్ దవాఖానకు తీసుకెళ్తుండగా సిబ్బంది, డ్యూటీ డాక్టర్ అడ్డగించారు. హడావిడిగా రాత్రి ఆపరేషన్ థియేటర్‌కు తీసుకెళ్లి ఆపరేషన్ చేస్తుండగానే మగ శిశువు గర్భంలోనే మృతిచెందింది. సకాలంలో వైద్యం అందకపోవడంతోనే శిశువు చనిపోయినట్టు బాధితులు ఆరోపిస్తూ ఆందోళనకు దిగారు. శిశువు శరీరంపై గాయాలున్నాయని, వైద్యుల నిర్లక్ష్యంతోనే మృతి చెందినట్టు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. గురువారం ఇదే దవాఖానలో 'కుర్చీలోనే ప్రసవం' ఘటనకు సంబంధించి అదనపు కలెక్టర్ పూర్ణచందర్ సంబంధిత డాక్టర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. దాంతో శనివారం డాక్టర్లు మూకుమ్మడిగా సెలవులు పెట్టడంతో వైద్య సేవలు కొనసాగలేదు. ఈ క్రమంలోనే శ్రీలత మాతాశిశు సంరక్షణ కేంద్రానికి రావడం.. సరైన సమయంలో వైద్యం అందక పోవడం, ఆపరేషన్ చేస్తున్న క్రమంలో శిశువు మృతి చెందడంతో ఈ దవాఖాన పేరు మరోమారు చర్చల్లోకి ఎక్కింది. రాత్రి నల్లగొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి, దవాఖాన ఎదుట ధర్నాకు దిగారు.

# బాలికపై బాలుడి లైంగికదాడి

ఆసిఫాబాద్ టౌన్, ఆగస్టు 25 : 16 ఏండ్ల బాలుడు.. 13ఏండ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటన కుమ్రంభీం జిల్లా కేంద్రంలో ఆదివారం ఆలస్యంగా వెలుగుచూసింది. డీఎస్పీ సదయ్య కథనం ప్రకారం.. ఆసిఫాబాద్‌కు చెందిన ఓ బాలుడు మత్తు పదార్థాలకు బానిసయ్యాడు. ఈ క్రమంలో ఓ బాలికతో స్నేహం చేసి ప్రేమ పేరుతో దగ్గరయ్యాడు. ఇటీవల వీడియోకాల్ చేసి నగ్నంగా కన్పిస్తూ మాట్లాడాలని కోరాడు. మొదట ఒప్పుకోని ఆ బాలిక తర్వాత అంగీకరించింది. ఆమె ఫోన్‌లో నగ్నంగా కన్పించగా స్క్రీన్ షాట్స్ తీశాడు. తరువాత ఆ ఫొటోలు చూపించి బ్లాక్‌మెయిల్ చేసి లైంగికదాడి చేశాడు. విషయం తెలుసుకున్న బాలిక తండ్రి 23న పోలీసులకు ఫిర్యాదు చేయగా, అతడిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్, ఇన్‌చార్జి జువెనైల్ జస్టిస్ బోర్డు ఆసిఫాబాద్ కోర్టు ఎదుట హాజరుపర్చారు.

# ఆపదలో ఉద్యమ కళాకారుడు

**మెరుగైన వైద్యానికి దాతల సాయం కోసం ఎదురుచూపులు**



ఐసీయూలోచికిత్స పొందుతున్న పవన్

ఇనుగుర్తి, ఆగస్టు 25 : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కాలికి గజ్జెకట్టి, భుజాన గొంగడి వేసి తన ఆటపాటలతో ప్రజలను చైతన్య పరిచిన ఉద్యమ కళాకారుడు ఆపదలో ఉన్నాడు. మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన తమ్మడపల్లి పవన్(32) అనారోగ్యంతో మంచంపట్టాడు. కొంత కాలంగా పవన్ న్యూమోనియా వ్యాధితో బాధపడుతున్నాడు. ఇటీవల అతడి ఆరోగ్యం మరింత క్షీణించడంతో కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌లో చేర్పించగా, చికిత్స పొందుతున్నాడు. ఇప్పటికే వైద్యానికి రూ.3 లక్షలు ఖర్చయ్యాయని, మెరుగైన వైద్యానికి మరో రూ.5లక్షలు అవసమవుతాయని డాక్టర్లు తెలిపారని కుటుంబ సభ్యులు తెలిపారు. తమది నిరుపేద కుటుంబమని, మెరుగైన వైద్యం అందించడానికి డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నామని, దాతలు ముందుకొచ్చి తమ కొడుకు ప్రాణాలు కాపాడాలని పవన్ కుటుంబ సభ్యులు కోరుతున్నారు. ఫోన్ పే, గూగుల్ పే చేయదలచిన వారు 8106739365 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.



కంకర తేలి అధ్వానంగా మారిన రోడ్డు



గుంతలమయంగా మారిన రహదారి

# గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంతో అంతర్గత రోడ్లు ధ్వంసం

**ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు, రైతులు**

కేసముద్రం, ఆగస్టు 25: మండలంలో నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే (ఎన్‌హెచ్–163జీ) నిర్మాణం వల్ల అంతర్గత రహదారులు పూర్తిగా ధ్వంసవుతున్నాయి. విజయవాడ నుంచి నాగపూర్ వరకు వెళ్లే గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ రోడ్డు మండలంలోని తిమ్మంపేట, కోరుకొండపల్లి, ఇనుగుర్తి మండలం కోమటిపల్లి గ్రామాల మీదుగా వెళ్తున్నది. రహదారి నిర్మాణానికి కల్వల గ్రామ శివారులోని ఎర్రమట్టిబోడు నుంచి మట్టిని టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారు. భారీ వాహనాలు తరచూ వెళ్తుండడంతో కల్వల–కోమటిపల్లి గ్రామాల మధ్య ఉన్న తారు రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. తిమ్మంపేటలోని తారురోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయి. రోడ్డుపై కంకర తేలి, గుంతలు పడడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రయాణికులు, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీ వాహనాలు ప్రయాణించడం వల్ల వస్తున్న దుమ్ముతో రోడ్డుకు ఇరువైపులా సాగవుతున్న పంటలు దెబ్బతింటున్నాయని రైతులు వాపోతున్నారు.

# కార్యకర్తలకు అండగా బీఆర్‌ఎస్



సరస్వతికి చెక్ అందజేస్తున్న చిన్న అంజయ్య, శ్రీనివాస్

తొర్రూరు, ఆగస్టు 25: కార్యకర్తలకు బీఆర్‌ఎస్ పార్టీ అండగా ఉంటుందని మాజీ ఎంపీపీ, జడ్పీటీసీ తూర్పాటి చిన్నఅంజయ్య, మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని వెలికట్ట గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు చెరువులో పడి చనిపోయిన బీఆర్‌ఎస్ కార్యకర్త బందు మహేందర్ భార్య సరస్వతికి ఆదివారం రూ.2లక్షల ప్రమాద బీమా చెక్కును వారు అందజేసి మాట్లాడారు. కార్యకర్తలకు పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని, ఎవరూ అధైర్య పడొద్దన్నారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు దేవేందర్‌రావు, మాజీ ఎంపీటీసీ బత్తుల యాకయ్య, సీనియర్ నాయకుడు పోసాని రాములు, బీఆర్‌ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు ఎర్రం రాజు పాల్గొన్నారు.

# వధూవరులకు రెడ్యానాయక్ ఆశీర్వాదం

మరిపెడ, ఆగస్టు 25: మండలంలోని యల్లంపేటకు చెందిన జనగామ ఏసీపీ పార్థసారథి కుమారుడు తరుణ్–హర్షిత వివాహం ఆదివారం జరిగింది. డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా ఎల్లారిగూడేనికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు అచ్యుతరావు తనయుల దోతికట్టు వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నవీన్‌రావు, నాయకులు దామోదర్‌రెడ్డి, తాళ్లపల్లి శ్రీనివాస్, రఘు, మహేశ్, వెంకటేశ్ ఉన్నారు.



వధూవరులను ఆశీర్వదిస్తున్న రెడ్యా నాయక్

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, గురువులు

మరిపెడ, ఆగస్టు 25: మండలంలోని మాదిరిపురం మిషన్ హైస్కూల్‌లో 1999–2000 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం మున్సిపల్ కేంద్రంలోని కరుణ ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని గురువులను సన్మానించారు. సహపంక్తి భోజనం చేశారు. గురువులు ప్రేమలత, ఉష, కనికర దాసు, క్రిష్టఫర్ ఉన్నారు.

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

డోర్నకల్, ఆగస్టు 25: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న అన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని రాజుతండా కేజీబీవీ పాఠశాల పరిసరాలను శుభ్రం చేయించి మాట్లాడారు. వ్యాధులు ప్రబలకుండా విద్యార్థులు అప్రమత్తంగా ఉంచాలన్నారు.

## ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

ఆత్మకూరు, ఆగస్టు 25 : మనస్తాపానికి గురై యువకుడు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సీఐ సంతోశ్ కథనం ప్రకారం.. దామెర మండలం దుర్గంపేట గ్రామానికి చెందిన ఊరుగొండ ప్రేమ్‌కుమార్ (27), ప్రైవేట్ ఉద్యోగం చేస్తుండేవాడు. 2020 సంవత్సరంలో భూపాలపల్లి జిల్లాకు చెందిన గజ్జెల శ్రావణితో అతడికి వివాహం జరిగింది. ఇద్దరు మధ్య మనస్పర్థలు రావడంతో ఆమె పుట్టింటికి వెళ్లింది. కాగా, ఈ నెల 13వ తేదీన ఇద్దరికీ విడాకులు కాగా, జీవితంపై విరక్తి చెంది శనివారం రాత్రి ఉరేసుకున్నాడు. తల్లి స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి..

దామెర : వరంగల్–భూపాలపట్నం జాతీయ రహదారిపై దామెర శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి (35)అక్కడికక్కడే మృతి చెందిన ఘటన శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగింది. ఎస్సై కొంక అశోక్ ఆదివారం తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీహర్ష స్కూల్ ఎదురుగా ఉన్న రోడ్డుపై గుర్తు తెలియని వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టగా అక్కడికక్కడే మృతి చెందాడు. మృతి చెందిన వ్యక్తి చామనఛాయ రంగు, టీ–షర్ట్ ధరించి ఉన్నాడన్నారు. చుట్టుపక్కల వారిని విచారించగా ఆ వ్యక్తి మహబూబాబాద్ జిల్లా బయ్యారం ప్రాంతానికి చెందినవాడని చెప్పారని ఎస్సై తెలిపారు. మృతి చెందిన వ్యక్తి వివరాలు తెలిసిన వారు 8712685228, 8712685020, 8712685226 సంప్రదించాలని సూచించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మనిషి జీవన విధానంలో మార్పు రావాలి



సదస్సులో మాట్లాడుతున్న విశ్వజంపాల

గార్ల, ఆగస్టు 25: ప్రకృతి, పదార్థం ఆధారంగా మనిషి మానసిక జీవనంలో మార్పు రావాలని విశ్వ సమాజం సంస్థ వ్యవస్థాపకుడు విశ్వ జంపాల అన్నారు. ఆదివారం గార్లలోని వర్తక సంఘం భవనంలో వజ్రం నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భౌతికశాస్త్రం, శాస్త్రీయ విజ్ఞానం, ప్రజాస్వామిక విలువలతో ప్రకృతి ఆధారిత మానవ సంస్కృతి, నాగరికత ఏర్పడాలన్నారు. సదస్సులో సంస్థ కన్వీనర్ బాజ సైదులు, ప్రముఖ కవి, రచయిత, సీనియర్ జర్నలిస్ట్ నాగవెల్లి జితేందర్ సామ్రాట్, సంస్థ కోకన్వీనర్స్ చిర్ర రవి, గిన్నారపు మురళి, తారక రామారావు, మోకాళ్ల రామచంద్రు, వెంకన్న, వీరస్వామి, దశరథం, వెంకటేశ్వర్లు, శంకర్, కృష్ణమూర్తి, వెంకట్రావు, రాజశేఖర్, దొర, కిరణ్‌కుమార్, ఉమేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కనకయ్య

గార్ల, ఆగస్టు 25: మండలంలోని పుట్టకోట బజార్‌కు చెందిన పందుల సీతమ్మ (56) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆదివారం దశదినకర్మ నిర్వహించారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దనియాకుల రామారావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్యా నాగేశ్వరరావు, ఎద్దు లక్ష్మయ్య, కట్ట శ్రీనివాస్, చిలుక బాబు, రాముగౌడ్, వెంకయ్య, చాంద్మల్, మోహన్‌రెడ్డి, కుమార్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

కేసముద్రం, ఆగస్టు 25: మండలంలోని కేసముద్రం విలేజికి చెందిన ఆటో డ్రైవర్ మలిశెట్టి సురేశ్ తండ్రి వీరయ్య అనారోగ్యంతో ఆదివారం మృతిచెందగా, అంత్యక్రియల కోసం సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధ్యక్షుడు సమ్మయ్యగౌడ్ రూ.8వేల ఆర్థిక సాయాన్ని ఆదివారం అందజేశారు. నిరుపేద కుటుంబం కావడంతో దహన సంస్కారాలకు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకొని ఆర్థిక సహాయం అందించారన్నారు. అనంతరం మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఎర్రంశెట్టి అశోక్, వల్లందాసు రవి, తుంపిల్ల వెంకన్న, రాంబాబు, చిట్ల సోమన్న, కొండేటి కళాధర్, బెజ్జం నాగన్న, గుంశావలి ఉన్నారు.


ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల




సుదర్శన్ 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

SVC సంగీత ఎ/సి - ఆర్.సి.పురం | SVC శివశక్తి ఎ/సి - కాప్రా | SVC శ్రీలక్ష్మి & ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
శ్రీసాయిరామ్ - మల్కాజ్‌గిరి | SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ | తారకరామ - కాచిగూడ
PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | Cinépolis సుధ - శాలిబండ | ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
PVR ఆర్.కె - బంజారాహిల్స్ | INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ | ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | INOX ఎం.పి.మాల్ - కాచిగూడ | GPR జిపిఆర్ - కూకట్‌పల్లి
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి | INOX సత్వనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ | ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా
PVR గలేరియా - పంజాగుట్ట | INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ | ASIAN సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ | INOX PRISM మాల్ - గచ్చిబౌలి | AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
PVR పివిఆర్ - మూసారంబాగ్ | మిరాజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ | ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి | మిరాజ్ సినిమాస్ - ఐడిపిఎల్ | విజయలక్ష్మి - ఎల్‌బినగర్
PVR ఐకాన్ - హైటెక్ సిటీ | మిరాజ్ సినిమాస్ - చందానగర్ | TIVOLI టివోలి - సికింద్రాబాద్
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఎస్‌2 ఎ/సి - మల్లాపూర్ | లక్ష్మీనరసింహ - మియాపూర్ | ASIAN సినీమార్ట్ - ఆర్.సి.పురం
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి | AMR ఎఎంఆర్ - మౌలాలి | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి | MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ | ASIAN షా కాంప్లెక్స్ - చింతల్
Cinépolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ | MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్ | JP జెపి ఎ/సి - చందానగర్
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ | MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి |

వెంకటరమణపద్మావతి - కాచిగూడ | శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
ఏషియన్ లక్ష్మీకళ - మూసాపేట్ | సుష్మ ఎ/సి - వనస్థలిపురం
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ | వైజయంతి ఎ/సి - నాచారం
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి | సాయిరంగ - మియాపూర్
మల్లికార్జున ఎ/సి - కూకట్‌పల్లి | అలంకార్ - లంగర్‌హౌస్
కోణార్క్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | విజేత 70 ఎ/సి - బోరబండ
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ | BR హైటెక్ - మాదాపూర్
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | సూపర్ ఎ/సి - బాలాపూర్
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ | VLS శ్రీదేవి - చిలకలగూడ
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల | ముక్తా 35 ఎ/సి - అబిడ్స్
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ | సాయిపూజ - సూరారం
జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి.పురం | శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ | స్వప్న ఎ/సి - కాటేదాన్
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ | సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం
ముక్తాసెన్సేషన్ - ఖైరతాబాద్ | గణేష్ ఎ/సి - శంషాబాద్
| ముకుంద్ ఎ/సి - మేడ్చల్

వరంగల్ జిల్లా
రాధిక ఎ/సి - వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
పివిఆర్‌యస్‌2 - వరంగల్
అమృత ఎ/సి - హన్మకొండ
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
SVC సూర్యకళామందిమర్ - మహబూబాబాద్
SVC దేవి 70 ఎ/సి - జనగాం
భవాని ఎ/సి - కాజీపేట్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
ఊర్వశి ఎ/సి - భూపాలపల్లి
జయ డీలక్స్ ఎ/సి - పరకాల
ASIAN రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ
తిరుమల ఎ/సి - ములుగు

ఖమ్మం జిల్లా
SVC శ్రీతిరుమల - ఖమ్మం
SVC పూర్ణ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
శ్రీసాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సత్యభాస్కర - మణుగూరు
కళాంజలి ఎ/సి - ఇల్లందు
లక్ష్మీశ్రీనివాస ఎ/సి - మధిర

కరీంనగర్ జిల్లా
మమత ఎ/సి - కరీంనగర్
SVC ప్రతిమా - కరీంనగర్
ముక్తశ్రీనివాస - కరీంనగర్
శ్రీనివాస - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్ల
సంగీత ఎ/సి - పెద్దపల్లి
శ్రీరామ సినిమాస్ - సుల్తానాబాద్
యస్.ఆర్ శ్రీనివాస - మంథని
ఏషియన్ సాయి కృష్ణ - మెట్‌పల్లి
లక్ష్మి 70 ఎ/సి - కోరుట్ల

అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళీ డీలక్స్ - జమ్మికుంట
శివరామకృష్ణ - వేములవాడ
VKM మూవీమ్యాక్స్ - హుస్నాబాద్

నిజామాబాద్ జిల్లా
లలిత మహల్ - నిజామాబాద్
గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్
పివిఆర్ వేణు - నిజామాబాద్
పివిఆర్ సినిమాస్ - ఆర్మూర్
వి.శాంతి ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర ఎ/సి - బోధన్
మహేశ్వరి ఎ/సి - బాన్సువాడ

మహబూబ్‌నగర్ జిల్లా
AVD తిరుమల-మహబూబ్‌నగర్
ASIAN శ్రీనివాస - మహబూబ్‌నగర్
SVC రామకృష్ణ - షాద్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
SVC మల్టీప్లెక్స్ - గద్వాల్
మనోహర్ - నారాయణపేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరాం ఎ/సి - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి ఎ/సి - కొత్తకోట
అశోక ఎ/సి - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - ఐజ
SVC వెంకటేశ్వర - ఆమనగల్
వెంకటేశ్వర ఎ/సి - కొల్లాపూర్
రాఘవేంద్ర ఎ/సి - మక్తల్

నల్గొండ జిల్లా
SVC నటరాజ్ - నల్గొండ
వెంకటేశ్వర ఎ/సి - మిర్యాలగూడ
నవ్య ఎ/సి - సూర్యాపేట్
తిరుమల మల్టీప్లెక్స్ - సూర్యాపేట్
ASIAN శ్రీనివాస - కోదాడ
విష్ణురాం సినిమాస్ - కోదాడ
వసుంధర ఎ/సి - భువనగిరి

వెంకటేశ్వర ఎ/సి - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
మనోజ్ ఎ/సి - దేవరకొండ
శ్రీనివాస ఎ/సి - చౌటుప్పల్
అచ్చిరెడ్డి ఎ/సి - హాలియా
సుజన ఎ/సి - చిట్యాల్

ఆదిలాబాద్ జిల్లా
నటరాజ్ 70 - ఆదిలాబాద్
SVC జెమిని - మంచిర్యాల
ASIAN శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి
మహానంది ఎ/సి - లక్షెట్టిపేట
రాఘవేంద్ర ఎ/సి - జన్నారం

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
ASIAN బాలాజీ ఎ/సి - సిద్దిపేట్
ఎన్ సినిమాస్ (సితార) - సంగారెడ్డి
జ్యోతి ఎ/సి - సదాశివపేట్
ASIAN మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ 70 ఎ/సి - గజ్వేల్
సాయిడీలక్స్ ఎ/సి - నర్సాపూర్

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ ఎ/సి - వికారాబాద్
SVC శ్రీతిరుమల - తాండూర్
శ్రీభవాని ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
మణికంఠ ఎ/సి - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ ఎ/సి - రాయచూరు
మిరజ్ సినిమాస్ - రాయచూరు
కనకదుర్గ ఎ/సి - గంగావతి
కొడాలిసంగమేశ్వర - సింధనూరు
అపర్ణ 70 ఎ/సి - మాన్వి
శివే 70 ఎ/సి - కొప్పల్
పద్మావతి ఎ/సి - కర్టగి
లక్ష్మీపిక్చర్‌ప్యాలెస్ - దేశాయ్‌క్యాంప్